


# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక



సంపుటి : 02 సంచిక : 09 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, ఆదివారం.30 .11.2025 పేజీలు : 7 వెల : రూ.4















# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 09 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, ఆదివారం.30 .11.2025 పేజీలు : 7 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078 97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# రాంప్రసాద్ గురుస్వామి పీఠంలో 18వ పడి అయ్యప్ప స్వాములకు ఘనంగా పూజ.

## అయ్యప్ప స్వామి కృపతో 17వ సారి అన్నదానం చేయడం అభినందనీయం స్వామియే శరణమయ్యప్ప..18వ పడి గురుస్వాముల ఘన సత్కారం

నివాస్ న్యూస్ ఖమ్మం

శుక్రవారం నాడు రాంప్రసాద్ గురుస్వామి ఆధ్వర్యంలో ఆంధ్ర మంజుల సేవా ట్రస్ట్ ద్వారా పిచ్చే అన్నదాన ప్రసాద ప్రాంగణంలో అయ్యప్ప మాల ధరించిన 18వ పడి గురుస్వాములకు కేరళ సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నారికేళి కలిసి పూజలు చేపట్టి, గురుస్వాములను కుటుంబ సమేతంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 18వ పడి పూర్తి చేసుకున్న స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని రాంప్రసాద్ గురుస్వామి అందించిన సత్కారాన్ని స్వీకరించారు. 18వ పడి పూర్తి చేసిన 10 మంది గురుస్వాములను ప్రత్యేకంగా అభినందిస్తూ, వారి చేతుల మీదగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసిరెడ్డి కృపాకర్, ప్రముఖ పారిశ్రామికవేత్త మరియు అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు అల్లిక రామకృష్ణ, మహిళా అధ్యక్షురాలు యాసా దీప, ప్రచార శ్రీను, ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ గుత్త చంద్రశేఖర్, ఉమెన్స్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపల్ పాపా చారి, రిటైర్డ్ హెచ్‌ఎం బండి భాస్కరరావు, రిటైర్డ్ జువాలజీ డిపార్ట్మెంట్ సత్యనారాయణ,రిటైర్డ్ టీచర్ అంకు ప్రసాద్,బాబురావు, పాకాలపాటి నిర్మల తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లి సర్పంచ్ ఏకగ్రీవం.




హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 29

కొండారెడ్డిపల్లి సర్పంచ్ పదవికి పోటీపడ్డ 15 మంది అభ్యర్థులు. సర్పంచ్ ఎన్నికను ఏకగ్రీవం చేసిన గ్రామపెద్దలు.

## డిసెంబర్ 1న ఏలూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 29

ఉంగుటూరు మండలం గొల్లగూడెంలో పెన్షన్ల పంపిణీ. గొల్లగూడెంలో పార్టీ కార్యకర్తలతో సీఎం చంద్రబాబు సమావేశం. నల్లమాడులో ప్రజావేదికలో పాల్గొననున్న సీఎం చంద్రబాబు.

## 3 ప్రాంతీయ జోన్లు

అమరావతి బ్యూరో : రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో శనివారం ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సమయంలో తనను కలిసిన మీడియా ప్రతినిధులతో చంద్రబాబు కొంతసేపు మాట్లాడారు. అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికే పరిమితం కాకుండా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు.

# పవన్ కళ్యాణ్ రాజోలు పర్యటనలో అపరిచిత వ్యక్తి

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్

నవంబర్ 29 ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోనసీమ జిల్లా రాజోలు పర్యటనలో ఒక అనుమానాస్పద వ్యక్తి ఆయనకు దగ్గరగా తిరిగిన విషయం వెలుగులోకి వచ్చింది. శంకరగుప్తం ప్రాంతంలో దెబ్బతిన్న కొబ్బరి తోటలను పరిశీలించే వేళ, అలాగే తర్వాత కార్యక్రమంలోనూ అతడు పవన్‌కు అతి సమీపంలో కనిపించాడు. అతను వైసీపీ కార్యకర్త అని సమాచారం రావడంతో, అతని ప్రవేశం, పాస్ ఎలా లభించాయి అనే అంశాలపై అధికారులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ వివరాలు ఎస్పీకి పంపి విచారణ చేయాలని కోరారు. రాజోల్ నియోజకవర్గం వైసీపీ కార్యకర్తగా గుర్తించిన డిప్యూటీ సీఎం ఆఫీస్. డాక్టర్



బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీకి విచారణ చేయవలసిందిగా కోరిన డిప్యూటీ సీఎం ఆఫీస్ అధికారులు.. విచారణ చేసిన డిప్యూటీ సీఎం ఆఫీస్.


# నక్సలిజంపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు

## వచ్చే డీజీపీల సదస్సు నాటికి నక్సలిజం నిర్మూలిస్తామన్న అమిత్ షా మాదకద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం మోపాలని ఆదేశం పీఎఫ్ఐపై నిషేధం కేంద్ర, రాష్ట్రాల సమన్వయానికి నిదర్శనం

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్

నవంబర్ 29 నక్సలిజంపై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏడాది జరిగే డీజీపీలు, ఐజీపీల సదస్సు నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నక్సలిజాన్ని సమూలంగా తుడిచిపెట్టేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. రాయ్‌పూర్‌లో నిన్న జరిగిన డీజీపీ, ఐజీపీల వార్షిక సదస్సులో అమిత్ షా ప్రసంగించారు

ప్రధాన మంత్రి మోదీ నాయకత్వంలో నక్సలిజం, ఈశాన్య రాష్ట్రాల సమస్యలు, జమ్మూకశ్మీర్‌కు సంబంధించిన అంశాలకు శాశ్వత పరిష్కారం చూపి విజయం సాధించామని ఆయన అన్నారు. దేశ భద్రత, అంతర్గత శాంతి పరిరక్షణలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని



అమిత్ షా పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వ్యవస్థీకృత నేరాలపై ఉక్కుపాదం మోపాలని ఆయన పిలుపునిచ్చారు. డ్రగ్స్ స్మగ్లర్లకు, నేరగాళ్లకు భారత్‌లో స్థానం లేదని గట్టిగా హెచ్చరించారు.

ఈ సందర్భంగా పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ)పై విధించిన నిషేధాన్ని అమిత్ షా ప్రస్తావించారు. పీఎఫ్ఐపై నిషేధం తర్వాత దేశవ్యాప్తంగా జరిగిన అరెస్టులు, సోదాలు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న అద్భుతమైన సమన్వయానికి నిదర్శనమని ఆయన కొనియాడారు. ఇది దేశ భద్రతా చర్యలకు ఒక గొప్ప ఉదాహరణగా నిలిచిందని వివరించారు.










# అంబరాన్నంటిన సంబరమైన శ్రీ చైతన్య జోనల్ గేమ్స్







శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహించే జోనల్ గేమ్స్ ఈరోజు అనగా 29 11 2025 నా ఎస్. ఆర్ బి.జి.ఎన్.ఆర్ .కాలేజ్ గ్రౌండ్స్ లో ఎంతో అత్యద్భుతంగా జోనల్ గేమ్స్ నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా శ్రీ బాలకృష్ణ గారు పోలీస్ ఆఫీసర్ ఇన్ ఖమ్మం పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ గారు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి చదువుతోపాటు ఆటల్లో పాల్గొనడం ద్వారా శారీరక పుష్టిని కలిగి ఉంటారని, గెలుపు ఓటములను సమంగా తీసుకుంటారని మానసిక స్థైర్యాన్ని కలిగి ఉంటారని శరీరక వ్యాయామాన్ని పొందుతారని, క్రీడలు విద్యార్థులకి మంచి మానసిక ప్రశాంతతను ఇస్తాయని ఆయన విద్యార్థులకు సందేశం ఇచ్చారు. శ్రీ చైతన్య డీజిఎం చేతన్ మాథుర్ గారు మాట్లాడుతూ విద్యార్థులు నిబంధనలను అతిక్రమించకుండా న్యాయబద్ధంగా క్రీడా స్ఫూర్తిని చాటాలని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. తదనంతరం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రమేష్ గారు శ్రీ చైతన్య విద్యాసంస్థలు క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తాయని అట్లానే విద్యార్థులు చిన్ననాటి నుండి సైబర్ నేరాలు ఎడల అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి ఓటీపీలకు స్పందించొద్దని, విద్యార్థులకు చక్కని సందేశాన్ని అందించారు .ఖమ్మం జిల్లాలోని అన్ని శ్రీ చైతన్య విద్యాసంస్థలు పాల్గొన్నటువంటి ఈవెంట్లో స్థానిక ముస్తఫా నగర్ బ్రాంచ్ లోటస్ విద్యార్థిని సీనియర్ చెస్ ఈవెంట్ లో మెహజ్జోబిన్ మొదటి బహుమతి గెలుపొందింది. జూనియర్ క్యారమ్స్ ద్వితీయ బహుమతిని పొందింది మరియు మా విద్యార్థులు జూనియర్ కబడ్డీ గర్ల్స్ ద్వితీయ బహుమతిని పొందడం జరిగింది. అని తెలియజేయుటకు మేమెంతో గర్విస్తున్నాం . శ్రీ చైతన్య అంటే చదువులు మాత్రమే కాదు క్రీడల్లో కూడా ఎంతో ప్రతిభను చూపిస్తారని తెలియజేస్తున్నాం. ఈ క్రీడలు కార్యక్రమానికి స్పెషల్ గెస్ట్ గా విచ్చేసిన డైరెక్టర్ శ్రీవిద్య గారు మల్లెంపాటి శ్రీధర్ గారు ఈ క్రీడలను తిలకించారు. ఈ క్రీడల్లో పాల్గొనటానికి ఆయా పాఠశాల ప్రిన్సిపల్స్ మరియు కోఆర్డినేటర్ కృష్ణారావు గారు పాఠశాల డీన్స్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని క్రమశిక్షణతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పాఠశాల ప్యానల్ ఇన్స్పెక్షన్లు వాయిదా వేయాలి : టి టి యూ జిల్లా అధ్యక్షులు



**సంగారెడ్డి,నవంబర్ 29, నివాస్ న్యూస్...**

ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులపై 90 రోజుల్లో 100 పాఠశాలలకు ప్యానల్ ఇన్స్పెక్షన్ల పేరుతో విధించిన నిబంధనను తక్షణం వాయిదా వేయాలని టీచర్స్ టెక్నికల్ యూనియన్ (టి టి యూ) జిల్లా అధ్యక్షుడు పి. ప్రసాద్, ప్రధాన కార్యదర్శి శెట్టి రవికుమార్‌డిమాండ్ చేశారు.ప్రస్తుతంపంచాయతీ ఎన్నికల డ్యూటీలతో ఉపాధ్యాయులు నిమగ్నమై ఉన్న నేపథ్యంలో ఈ ఇన్స్పెక్షన్లు సాధ్యంకాదని వారు స్పష్టం చేశారు.అలాగే వర్క్ అడ్జెస్ట్మెంట్‌లో వస్తున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడిన విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, "ప్యానల్ ఇన్స్పెక్షన్స్ రాష్ట్రస్థాయి అంశం కావడంతో దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి. వర్క్ అడ్జెస్ట్మెంట్‌లో ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని సరిచేస్తాను" అని తెలిపారు.

## తునికెళ్ల తండా పంచాయతీ ఏకగ్రీవం.






**సంగారెడ్డి, నవంబర్ 29, నివాస్ న్యూస్....**

కంది మండలంలోని తునికెళ్ల తండా గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవికి కిషన్ నాయక్‌ను తండావాసుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రామచందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఉపసర్పంచ్‌గా అంబర్‌సింగ్ ఎంపికయ్యారు. గ్రామాభివృద్ధి కోసం రూ.20 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని నాయకులు గ్రామస్తుల సమక్షంలో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల దగ్గర కు వెళ్లి వినతి పత్రం స్వీకరించిన ఏపీ సీఎం



**మంగళగిరి నివాస్ న్యూస్ నవంబర్ 29**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో దివ్యాంగుల వద్దకే వెళ్లి వారి నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.1 లక్ష విరాళం అందించిన ప్రత్తిపాడుకు చెందిన సీహెచ్.పూర్ణచంద్రశర్మను సీఎం అభినందించారు. అనంతరం పార్టీ నేతలతో సమావేశమయ్యారు.

## ఉప ముఖ్యమంత్రి తో పేటి అయిన పోలీస్ కమిషనర్



**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 29**

విశాఖ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో సమావేశమైన విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ.

## ఉపాధ్యాయుడు నరసింహ యొక్క పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు పలకలు పంపిణీ.



నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణపేటజిల్లాకృష్ణ మండలంలోగల ప్రాథమిక పాఠశాల కున్సి ప్రాథమిక పాఠశాల నందుప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న నరసింహ తన పుట్టినరోజుసందర్భంగా ప్రాథమికపాఠశాలకున్సి విద్యార్థులకు 60 మందికి ఉచితంగా పలకలు పంపిణీ చేశారు. తన పుట్టినరోజు వేడుకల విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం జరిగింది. ప్రతి పుట్టినరోజు వేడుకలవిద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం మరియు విద్యార్థులకు అవసరమైన సామాగ్రి అందించడం జరుగుతుంది. అదేవిధంగా విద్యార్థులకు మధ్యాహ్నభోజన సమయం లో విద్యార్థులకు వెజిటబుల్ బిర్యాని మరియు స్వీట్ అందించడంజరిగింది. ఈ కార్యక్రమంలో కున్సి ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి సంతోషి మేడం .కున్సి ప్రాథమికపాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహగారు పాఠశాల ఉపాధ్యాయులు శివరాజ్ అశోక్ మరియు అనిత మాదవి అమృతమ్మ మరియు విద్యార్థులు పాల్గొనారు

## క్రీడల్లో సత్త చాటిన. విద్యార్థులకు మెడల్ సర్టిఫికెట్ అందజేసిన పిఈటి.బి గోపాలం



నివాస్. న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ పట్టణానికి చెందిన ప్రముఖ బంగారు వ్యాపారవేత్త తాన్ సింగ్ రాజ్ పురోహిత్, భార్య గులాబ్ కవర్ రాజ్ పురోహిత్ కుమారుడు మయాంక్ రాజ్ పురోహిత్, కూతురు రీతురాజ్ పురోహిత్ 2023 సంవత్సరంలో విశ్రాంత పిఈటి బి.గోపాలం దగ్గర వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో సైనిక స్కూల్ సంబంధించిన క్రీడాంశాలలో మెరుగైన శిక్షణ పొంది, 2023 సంవత్సరం లో హైదరాబాదులో గల వెరిటాస్.వెరిటస్ సెంట్రల్ గవర్నమెంట్ సైనిక పాఠశాలలో మయంక రాజ్ పురోహిత్ 3వ తరగతిలో, రీతురాజ్ పురోహిత్ 6వ తరగతిలో ప్రవేశం పొంది, ప్రస్తుతము రీతు 8వ తరగతి, మయాంక్ 6వ తరగతి చదువుతూ, ఈనెల 1 నుండి 2 వరకు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో జరిగిన 14 సంవత్సరాలలోపు 10 కి.మీ రోడ్డు స్పీడ్ సైకలింగ్ పోటీలలో రీతు రాజ్ పురోహిత్ ,మయంకరాజ్ పురోహిత్ అక్క తమ్ముడు పాల్గొని , క్రీడా ప్రతిభను చాటి మెడల్, ప్రశంసా పత్రం పొందినట్లు జిల్లా సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలుపుతూ, వారికి వారి ఇంటిలో ఈ నెల 29న మెడల్, సర్టిఫికెట్ అందజేసి ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు తాన్ సింగ్ రాజ్ పురోహిత్, గులాబ్ కవర్ రాజ్ పురోహిత్ పాల్గొని సంతోషాన్ని వ్యక్తపరిచారు. అలాగే రీతు రాజ్ పురోహిత్ 2022 జూలై లో మహబూబాబాద్ జిల్లా తొర్రూరు లో జరిగిన సబ్ జూనియర్ షూటింగ్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని, క్రీడా ప్రతిభను చాటి జాతీయస్థాయి క్రీడలకు ఎంపికై ,2022 డిసెంబర్లో రాజస్థాన్ జైపూర్ లో జరిగిన జాతీయస్థాయి క్రీడలలో పాల్గొని వెండి పతకం సాధించినది. అలాగే 2024 జనవరి విజయవాడలో జరిగిన జూనియర్ సౌత్ జోన్ షూటింగ్ బాల్ క్రీడలలో పాల్గొని కాంస్య పతకం పొందినట్లు తండ్రి తాన్ సింగ్ తెలిపారు. తాన్ సింగ్ మాట్లాడుతూ విశ్రాంత పిఈటి బి. గోపాలం సహకారంతో మా కూతురు, కుమారుడు హైదరాబాద్ సెంట్రల్ గవర్నమెంట్ వెరీ టాస్ సైనిక పాఠశాలలో చదువుతున్నారని సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా విశ్రాంత పి ఈ టి బి.గోపాలమును తాన్ సింగ్ ఘనంగా సన్మానించి, అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వేర్వేరు ప్రమాదాల్లో ఏడుగురు దుర్మరణం

: రోడ్లు రక్తసిక్తమయ్యాయి. శనివారం జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురు దుర్మరణం చెందారు. వీరిలో ఐదుగురు ఒకే కుటుంబానికి చెందిన వారు. పోలీసుల కథనం ప్రకారం- కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా బంగారుపేటకు చెందిన ఒక కుటుంబం కర్నూలు జిల్లా మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనానికి ఫార్చూనర్ కారులో వెళ్తోంది. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కోటేకల్ మలుపు వద్ద వీరి కారును ఎదురుగా వస్తున్న మారుతి స్విఫ్ట్ కారు బలంగా ఢకొట్టింది.

## తెలంగాణ పదిలంగా ఉండాలంటే దొంగల పాలన పోవాలి. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్!





**సంగారెడ్డి, నవంబర్ 29, నివాస్ న్యూస్....**

కంది గ్రామంలోని బి ఆర్ ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో "దీక్షా దివస్" కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జెండాలు, దీక్షా దివస్ ఫ్లెక్సీలతో కార్యాలయం ఆవరణ సందడిగా మారింది. కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయగా, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. కెసిఆర్ ఉద్యమ దశలో తీసిన ఫోటోలతో ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు. అంతకుముందు సంగారెడ్డి ఐబీ వద్ద ఉన్న అమరవీరుల స్థూపానికి నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారులను సన్మానించారు.

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ

"తెలంగాణ ఉద్యమ చరిత్రలో, రాష్ట్ర భవిష్యత్తులో అత్యంత కీలకమైన రోజు. తెలంగాణ వచ్చుడో, కెసిఆర్ సచ్చుడో అని సింహగర్జన చేసిన రోజు ఇదే. కెసిఆర్ అప్పుడు గట్టిగా నిలబడకపోతే నేడు తెలంగాణ రాష్ట్రం ఉండేది కాదు" అని అన్నారు.

కాంగ్రెస్ వైఖరిని విమర్శిస్తూ

"నాడు ఉద్యమాన్ని అణచివేయాలని చూసిన కాంగ్రెస్, నేడు అధికారంలోకి వచ్చి కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలని చూస్తుంది. చరిత్రను ఎవ్వరూ చెరపలేరు. కెసిఆర్ పేరు తెలంగాణ చరిత్రలో శాశ్వతం. రేవంత్ రెడ్డికి ఉద్యమం గురించి మాట్లాడే అర్హత లేదు" అని మండిపడ్డారు.

అతను మరింతగా మాట్లాడుతూ

"తెచ్చుకున్న తెలంగాణ పదిలంగా ఉండాలంటే దొంగల పాలన పోవాలి. బి ఆర్ ఎస్ ఎప్పటికీ ప్రజల పక్షమే నిలుస్తుంది. ఈ అరాచక పాలన ఎక్కువ కాలం నిలబడదు. మళ్లీ ఎగిరేది గులాబీ జెండానే వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే" అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్, ఎమ్మెల్యే మాణిక్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి, చంటి క్రాంతి కిరణ్, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ మంజూశ్రీ జైపాల్ రెడ్డి, పటాన్చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, నాయకులు బాలయ్య, మందుల వరలక్ష్మి, డా. శ్రీహరి, ఉద్యమకారులు, మహిళలు, వివిధ నియోజకవర్గాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవంబర్ 30న వైబ్రంట్ అకాడమీ టాలెంట్ టెస్ట్

**హనుమకొండ జిల్లా నవంబర్ 29 న్యూస్**

శనివారం రోజున వై బ్రాంట్ అకాడమీ (కోటా రాజస్థాన్) హనుమకొండ సెంటర్ లో ఏర్పాటు చేయబోతున్న స్కాలర్ షిప్ కమ్ ఎర్లీ అడ్మిషన్ టెస్ కు ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు వారి యొక్క సృజనాత్మకతను వెలికి తీయడానికి ఆదివారం 30 నవంబర్ రోజున టాలెంట్ టైం 10 మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహిస్తున్నాము ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ చిట్టి రాజేందర్ రెడ్డి, మాట్లాడుతూ దేశంలోని అగ్రగామి విద్యాసంస్థ అయిన వై బ్రాంట్ అకాడమీ లో వేల సంఖ్యలో ఐఐటి మరియు నీట్ సీట్లను సాధించడం జరిగింది కావున అదే స్ఫూర్తితో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని విద్యార్థినీ విద్యార్థులు తమ నైపుణ్యాన్ని నిరూపించడానికి ఇది ఒక్క గొప్ప అవకాశంగా భావించి అధిక సంఖ్యలో పాల్గొనగలరు ఇట్టి పరీక్షలో ఉత్తీర్ణత కనబరిచిన మొదటి ఐదుగురు విద్యార్థిని విద్యార్థులకు ట్యూషన్ ఫీజు పూర్తి ఉచితం కల్పించడానికి నిర్ణయించడమైనది. మిగతా ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు మార్కుల ఆధారంగా




ట్యూషన్ ఫీజులో కొంత రాయితీ ఇవ్వడానికి నిర్ణయించడం అయినది. అదేవిధంగా ప్రతి స్కూల్ లో జరిగిన స్కాలర్ షిప్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విద్యార్థిని, విద్యార్థులకు ట్యూషన్ ఫీజులో రాయితీ ఇవ్వబడును. ఈ కార్యక్రమంలో అకాడమీ ప్రిన్సిపాల్ శేషు కుమార్, అకాడమీ హెడ్ రామకృష్ణ, ఏ జి ఎం " ఎస్ గుండాల రాజు, మాలోత్ నారాయణ సింగ్, దండు రాజు, మరియు కోఆర్డినేటర్ రాము మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ 99630 177 99, 99089 833

## ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడడమే కాకుండా వారికి న్యాయం జరిగే వరకూ పోరాడుతామని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.....





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 29 ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడడమే కాకుండా వారికి న్యాయం జరిగే వరకూ పోరాడుతామని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. కూకట్పల్లి మండలంలోని మూసాపేట్ దాయరగూడలో సర్వేనెంబర్ 155 లో గల కబ్జా అయిన దళితుల స్థలాన్ని చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని అన్ని విధాల సహకరిస్తామని అన్నారు. కోర్టు కేసులో ఉన్న భూ వివాద స్థలాన్ని హైడ్రా అధికారులు దౌర్జన్యంగా కబ్జా చేసి ఫెన్సింగ్ వేశారని ఎస్సీ, ఎస్టీ బాధితులు కమిషన్ చైర్మన్ కు విన్నవించుకున్నారు. చైర్మన్ స్పందిస్తూ 50/60 సంవత్సరాల నుండి ఉంటున్న వారి పూర్వీకులు స్థలాన్ని కోర్టులో కేసు నడుస్తున్నప్పటికీ హైడ్రా అధికారులు దౌర్జన్యంగా స్థలాన్ని కబ్జా చేయడం అన్యాయం అన్నారు. దళితులకు అన్యాయం చేసే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హైడ్రా హెచ్ఎండిఏ అధికారులకు నోటీసులు పంపుతామన్నారు. వైలెన్స్ ఆఫ్ ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేస్తామని అన్నారు. బాధితులకు ఎలాంటి నోటీసులు, నష్ట పరిహారం ఇవ్వకుండా స్థలాలను కబ్జా చేసి ఫెన్సింగ్ వేసినందుకు సంబంధిత అధికారులకు నోటీసులు పంపుతామన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని వారి భూమిని వారికి ఇప్పిస్తామని చైర్మన్ భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో మల్కాజ్గిరి ఆర్డీవో శ్యాంప్రకాష్, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి పద్మజ, స్థానికులు తదితరులు పాల్గొన్నారు...

# జర్నలిస్టుల ఆత్మగౌరవంతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వాలు - డెమోక్రసీ జర్నలిస్ట్ మెహర్ బాబా

## జర్నలిస్టుల ఆత్మగౌరవం అయిన అక్రిడేషన్ విషయంలో ప్రభుత్వాలు స్వరవ చూపాలి! డెమోక్రసీ జర్నలిస్ట్ మెహర్ బాబా!

**తిరువూరు ప్రతినిధి మెహర్ బాబా నివాస్ న్యూస్:నవంబర్.30**

ఏ.పీలో జర్నలిస్టుల ఆత్మగౌరవం అయిన అక్రిడిటేషన్ విషయం లో ప్రభుత్వాలు స్వరవ చూపాలని డెమోక్రసీ జర్నలిస్ట్ మెహర్ బాబా తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా తిరువూరు వారి కార్యాలయంలో నుండి పత్రిక ప్రకటన ద్వారా మాట్లాడుతూ. చిన్న పత్రికలలో పని చేసే జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని ఈ ప్రభుత్వాలు దెబ్బతీస్తున్నాయని ఆరోపించారు. చిన్న పత్రికల యజమాన్యం ఆ పత్రికల్లో ప్రజా ప్రభుత్వ వారదులుగా జర్నలిస్టులుగా పనిచేసే వారికి తీవ్ర అన్యాయం జరుగుతుంది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న పత్రికల యజమాన్యం అప్పు సప్పులతో ప్రజా ప్రభుత్వానికి వారదులుగా పత్రికలు నడిపిస్తున్న పరిస్థితులలో కాళ్లు విరిచి పరిగెత్తమన్నట్లు గా ఈ ప్రభుత్వాల తీరు ఉన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పత్రికలు నడవాలంటే అందుకు జర్నలిస్టులే మూలం అని జర్నలిస్టుగా పని చేయాలంటే పత్రికకు అక్రిడిటేషన్లు అవసరమని. ఆ అక్రిడిటేషన్ లేకుండా ఏ జర్నలిస్టు కూడా ముందుకు రారని(పనిచేయరని) జర్నలిస్ట్ మెహర్ బాబా ఆరోపించారు. ఒకటి,రెండు అక్రిడిటేషన్ కార్డుల తో పత్రికను నడపడం ఇబ్బందికరంగా మారిందని. గత రోజుల్లో కంటే ఇప్పుడు పత్రిక రంగంలో పెద్ద పేపర్లతో సమానంగా ఫైట్ చేస్తు ప్రజలకు.ప్రభుత్వానికి. ప్రభుత్వంలో ఉన్న అధికారులకు వారధిగా ఈ చిన్న పత్రికలే ఈరోజు పని చేస్తున్నాయని. అలాంటి పత్రికలకు గుర్తింపు లేకుండా ఈ ప్రభుత్వాలు చేస్తున్న తీరు సరికాదని జర్నలిస్ట్ మెహర్ బాబా వాపోయారు. సాక్షి.ఈనాడు.జ్యోతి ఇంకా పెద్ద పేపర్ల యజమానులు ఇప్పటివరకు నేటి తరం వారికి కూడా సంపదను సంపాదించుకున్నారని. ఈ చిన్న పత్రికల యజమాన్యం మరి ఆ పత్రికల్లో పని చేసే జర్నలిస్టులు పేదవారు అయినప్పటికీ స్వచ్ఛందముగా.స్వేచ్ఛగా ఆత్మగౌరవం కోసం చిన్న పత్రికల్లో పని చేయడానికి ఇష్టపడుతున్నారని ఒక్కసారి ప్రభుత్వాలు ఆత్మవిశ్వాసముతో ఇది నిజామా ? కాదా ? అని మీ అంతరాత్మలు పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జర్నలిస్ట్ మెహర్ బాబా ఆరోపించారు. రాజకీయ పార్టీలే పత్రికలూ నడుపుతాయి అనుకుంటే డా.అంబేద్కర్ లాంటి వారు రాజ్యాంగం లో పత్రిక స్వేచ్ఛకకు స్థానం లేకుండా చేసేవారు. కానీ ఆ రోజుల్లో పరిస్థితులను బట్టి అంబేద్కర్ వారు కూడా మూక్ నాయక్ అనే దినపత్రికను స్థాపించి ఆ పత్రిక ద్వారా ప్రజా సమస్యలను ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వాలకు అందించారని అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం వారు ఆ



కాలంలో ఆ ముక్ నాయక్ దినపత్రికి కూడా సహకరించారని. ఈ సందర్భంగా డెమోక్రసీ జై భీమ్ జర్నలిస్ట్ మెహర్ బాబా గుర్తు చేశారు. ఇప్పటికైనా ఈ మంచి కూటమి ప్రభుత్వం ఏపీలో ఉన్న చిన్న పేపర్లకు అన్ని విధాలుగా సహకరించి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జర్నలిస్ట్ మెహర్ బాబా కోరారు. ఇప్పటికైనా ఏ.పీలో ఉన్న జర్నలిస్టులు,జర్నలిస్ట్ సంఘాలు కళ్ళు తెరిచి ఐకమత్యంతో ముందుకు నడచి చిన్న పత్రికల మనుగడలను కాపాడుకోని జర్నలిజాన్ని కాపాడుతూ జర్నలిజానికి.జర్నలిస్టులకు ఉన్న విలువలను కాపాడుకొని అక్రిడిటేషనలు సాధించేవారకు పోరాడాల్సిన భాధ్యత మన అందరిది పైన ఉందని డెమోక్రసీ జై భీమ్ జర్నలిస్ట్ మెహర్ బాబా తెలిపారు.

# రోడ్డు ప్రమాదం లో గాయపడిన భూక్యా హనుమా ను పరమర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్





**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ది. 28-11-2025 శుక్రవారం కుసుమంచి మండలం లాల్ సింగ్ తండా గ్రామానికి చెందిన భూక్య హనుమ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఖమ్మం లోని ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఆసుపత్రి కి వెళ్లి వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ల ధ్వారా తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అందించాల్సిందిగా డాక్టర్లని కోరిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, అలాగే వారికి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఈ సందర్బంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్. పి. చారీ, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కేసిరెడ్డి సురేష్ రెడ్డి, భద్ర చారీ పాల్గొన్నారు.

# వ్యాయామ ఉపాధ్యాయులకు కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ ప్రారంభం

**శిక్షణ తరగతులు వ్యాయామ ఉపాధ్యాయులకు క్రీడా అంశాలలో దోహదం చేస్తాయి**




**నివాస్ న్యూస్ పాల్వంచ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని కిన్నెరసాని ఆదర్శ క్రీడా పాఠశాల నందు వ్యాయామ ఉపాధ్యాయులకు కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్ చందు శిక్షణ తరగతులను ప్రారంభిస్తూ మాట్లాడుతూ... విద్యార్థుల మానసిక, శారీరక దృఢత్వం కోసం వ్యాయామ ఉపాధ్యాయుల కృషి ఎంత ఉందని అన్నారు. ఇదే సందర్భంలో ఎస్జీఎఫ్ఐ సెక్రెటరీ నరేష్ మాట్లాడుతూ.. వ్యాయామ ఉపాధ్యాయులు శిక్షణ తరగతులలో నూతన అంశాలు నేర్చుకుని పాఠశాలలో అమలు చేయాలని అన్నారు. విద్యార్థుల క్రమశిక్షణకు, మరియు వ్యాయామ ఉపాధ్యాయుల బాధ్యతలు విధులు గురించి వివరించారు. గిరిజన సంక్షేమ శాఖ జిల్లా క్రీడాల అధికారి గోపాలరావు మాట్లాడుతూ. శిక్షణ తరగతులకు హాజరైన ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో విని సందేహాలను తీర్చుకోవాలని, ఆర్పీలు చెప్పే విషయాలను సద్వినియోగం చేసుకొని పాఠశాల స్థాయిలో విద్యార్థులకు వారి మానసిక శారీరక మరియు క్రీడల పట్ల ఆసక్తి కలిగించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ ఎస్ ఓ లు వెంకటనారాయణ,రాంబాబు నాగేశ్వరరావు, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పిడి బుగ్గ వెంకటేశ్వర్లు,శ్రీనగేష్,హరి, ఆర్ పి లు వివిధ పాఠశాలల పిడి, పి ఈ టి లు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ ఏడీ సర్వేశ్వర రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గిరిజన శాఖ ఉమ్మడి జిల్లాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టీ. మధుకర్.

## మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు




**నివాస్ న్యూస్ భద్రాచలం**

భద్రాద్రి జిల్లా పంచాయతీ ఎన్నికల ప్రత్యేక అధికారిగా నియమితులైన గిరిజన సంక్షేమ శాఖ ఏడీ సర్వేశ్వర రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన గిరిజన శాఖ ఉమ్మడి జిల్లాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టీ. మధుకర్. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టీ.మధుకర్ మాట్లాడుతూ... గిరిజన సంక్షేమ శాఖ ఐటిడిఏ భద్రాచలం పీవో రాహుల్ సూచనలతో అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా ఇంజనీరింగ్ శాఖ అధికారులు కృషి చేస్తున్నారన్నారు.అదేవిధంగా,అశ్వారావుపేట, పాలొంచ, సుదిమళ్లలో 40 ఏళ్ల క్రితం నిర్మించిన సబ్‌డివిజన్ కార్యాలయ భవనాలు శిథిలావస్థలో ఉండటంతో అధికారులు విధులు నిర్వర్తించడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏడీ సర్వేశ్వర రెడ్డికి విన్నవించామని తెలిపారు. తాజాగా ఎమ్మెల్యేలు గిరిజన శాఖ కోసం కొత్త కార్యాలయ భవనాలు,స్టాఫ్ క్వార్టర్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు మధుకర్ వెల్లడించారు.ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులకు సేవలు అందించే ఐటిడిఏ ఇంజనీరింగ్ అధికారులకు కూడా కొత్త కార్యాలయ భవనం,స్టాఫ్ క్వార్టర్స్ మంజూరు చేయాలి అని గౌరవ సెక్రటరీ గారిని కోరామని వివరించారు.సౌకర్యాలు కల్పించిన పక్షంలో స్థానికంగా ఉండి గిరిజనులకు మరింత సమర్థంగా సేవలందించే అవకాశం ఉంటుందని ఇంజనీర్ మధుకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# 1 డిసెంబర్ వరల్డ్ ఎయిడ్స్ డే ప్రోగ్రాం పురస్కరించుకొని, ఈ రోజు వైద్య ఆరోగ్యశాఖ, వారు డా ఉమా గౌరి, జిల్లా వైద్య / ఆరోగ్య శాఖ అధికారిని అధ్యక్షతన నీలిమ ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సస్, అనురాగ్ యూనివర్సిటీ వారి సహకారం తో ర్యాలీ మరియు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ..




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి:-**


1 డిసెంబర్ వరల్డ్ ఎయిడ్స్ డే ప్రోగ్రాం పురస్కరించుకొని, ఈ రోజు వైద్య ఆరోగ్యశాఖ, వారు డా ఉమా గౌరి, జిల్లా వైద్య / ఆరోగ్య శాఖ అధికారిని అధ్యక్షతన నీలిమ ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సస్, అనురాగ్ యూనివర్సిటీ వారి సహకారం తో ర్యాలీ మరియు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా.శ్రీదేవి, ప్రోగ్రాం అధికారిని, టీబీ,హెచ్ ఐ వీ/ఎల్ ఈ పి , జిల్లా లో చేపడుతున్న కార్యక్రమాలు మరియు హెచ్ ఐ వీ/ఎయిడ్స్ స్థితి గురించి వివరించారు డా. లక్ష్మి ప్రసన్న, కాలేజీ డీన్ , మాట్లాడుతూ, జిల్లా వైద్య ఆరోగ్య వారు మా కాలేజీ లో ఈ కార్యక్రమం చేయడం, స్టూడెంట్స్ కు హెచ్ ఐ వీ/ఎయిడ్స్ పైన అవగాహన కల్పించినందుకు ధన్యవాదాలు తెలియచేయటం జరిగింది.చివరగా ముఖ్య అతిధి డా. ఉమా గౌరీ, డీ ఏం/ హెచ్ ఓ మాట్లాడుతూ అందరు స్టూడెంట్స్, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా హెచ్ ఐ వి/ ఎయిడ్స్ అవగాహన పెంచుకోవాలని, ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని,కమ్యూనిటీ స్థాయి లో అందరికి విస్తృతంగా హెచ్ ఐ వీ పట్ల అవగాహన కల్పించాలని, అపుడే జిల్లాలో ఎయిడ్స్ బారిన పడేవారి సంఖ్య తగ్గించగలమని చెప్పడం జరిగినది. ఈ అవగాహనా విషయం లో ఫీల్డ్ సిబ్బంది, ఐసీటీసీ, ఎన్ జి ఓ ల సేవలు అభినదనీయం అని తెలియజేసారు తరువాత హెచ్ ఐ వీ/ఎయిడ్స్ పైన పోస్టర్ మేకింగ్, వ్యాసరచన పోటీల్లో గెలిచిన స్టూడెంట్స్ కు, మరియు హెచ్ ఐవీ/ఎయిడ్ కార్యక్రమంలో ప్రతిభ కనపరచిన ఐసీటీసీ స్టాఫ్ అండ్ ఎన్ జి ఓ స్ ని మొమెంటోస్ అండ్ సర్టిఫికెట్స్ తో సత్కరించడం జరిగింది చివరగా హెచ్ ఐ వీ ఫ్రీ ఇండియా అనే ప్రతిజ్ఞ తో మరియు ఐ ఈ సీ ఎక్విభిషన్ స్టాల్స్ విజిట్ తో ఈ కార్యక్రమం ముగించడం జరిగింది ఈ కార్యక్రమంలో డా.సత్యవతి డై. డి ఏం/ హెచ్ ఓ, డా,, లావణ్య డై. డి ఏం/హెచ్ ఓ వసంత రెడ్డి, డై డెమో, డా,,. శోభన మెడికల్ ఆఫీసర్ నారపల్లి, సింహారాజ్, డీపీఎంఎ, మెడికల్ కాలేజీ స్టూడెంట్స్, స్టాఫ్ మరియు ఇంజనీరింగ్ స్టూడెంట్స్, ఐసీటీసీ ఫెసిలిటేటర్స్ మరియు ఎన్ జి ఓస్ స్టాఫ్ పాల్గొనడం జరిగింది.

# పాల్వంచ ఒడ్డుగూడెం లోని శ్రీ ముత్యాలమ్మ తల్లి గుడి లో అన్నాభిషేకం వైభవంగా జరిగింది

నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:పాల్వంచ పట్టణం ఒడ్డుగూడెం లో 200 సంవత్సరాల కు పూర్వం వెలసి పాల్వంచ ప్రజలచే పూజలు అందుకుంటూ పిలిస్తే పలికే దైవంగా ఉన్న ముత్యాలమ్మ తల్లి మూలమూర్తులను విజయవాడ శ్రీ కామాక్షి దేవి పూజా పీఠం పీఠాధిపతులు ఆచార్య విశ్వకర్మ శ్రీ కందుకూరి వేంకట గోవిందేశ్వర శర్మ గారిచే 1999వ సంవత్సరంలో నూతన గద్దె పై పునః ప్రతిష్ట జరిపి,వాటి వెనక 2014లో శిలా విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించబడింది.విగ్రహ ప్రతిష్ట జరిగిన మార్గశిర శుద్ధ దశమినాడు ప్రతి సంవత్సరం భక్తులచే వార్షికోత్సవం నిర్వహింపబడుతుంది.ఈ సంవత్సరం 12వ సంవత్సరం గాన అష్టబంధన సమర్పణ పూర్వక మహాకుంభాభిషేకం పూర్వ ప్రతిష్టా చార్యులు శ్రీ కందుకూరి వేంకట గోవిందేశ్వర శర్మ కుమారుడు ఆగమ శాస్త్ర పండితులు బహుగ్రంథకర్త శ్రీశైల దేవస్థాన విద్వాంసులు కందుకూరి వెంకట సత్య బ్రహ్మాచార్య ఆధ్వర్యంలో నిర్వహింపబడుతుంది.29.11.25 శనివారం ఉదయం 6 గంటలకు వేద పారాయణ,గోపూజ, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం,కంకణ ధారణ,యజ్ఞోపవీత ధారణ, అష్టోత్తర శతకలశ స్థాపన,గంగానమ్మ, ముత్యాలమ్మ,పోలేరమ్మ మూర్తులకు అన్నాభిషేకం, సామూహిక కుంకుమార్చన,హోమం, పూర్ణాహుతి మహా నివేదన మంగళహారతి భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం జరిగింది.సాయంత్రం 6 గంటలకు వేద పారాయణ,గోపూజ, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, మండపారాధన,అష్టోత్తర శత కలశ పూజ,గంగానమ్మ ముత్యాలమ్మ,పోలేరమ్మ మూర్తులకు పసుపు కుంకుమలతో








అభిషేకం,సామూహిక కుంకుమార్చన, హోమం,పూర్ణాహుతి, మహా నివేదన, మంగళహారతి, భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం అత్యంత వైభవంగా జరిగింది.ఈ పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారని ఒడ్డుగూడెం ముత్యాలమ్మ భక్త బృందం తెలియజేశారు.

# రాజధానికి మరో 20 వేల ఎకరాలు

అమరావతి బ్యూరో : రాజధాని అమరావతిలో రెండో దశ కింద 16,666.57 ఎకరాలను రైతుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం భూ సమీకరణ చేసేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శుక్రవారం జరిగిన మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. సమావేశ నిర్ణయాలను సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారధి సచివాలయంలో మీడియాకు వివరించారు. రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సిఆర్‌డిఎ) పరిధిలోని వైకుంఠపురం, వడ్డమాను, పెదపరిమి, కార్లపూడి, హరిశ్చంద్రపురం, పెద్ద మద్దూరు, ఎంద్రాయి గ్రామాల్లో ఈ భూములను సమీకరించేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపిందని పార్థసారధి వెల్లడించారు. ఇవి కాకుండా ప్రభుత్వ, అసైన్డ్, దేవదాయ భూములు సుమారు మరో 3,500 ఎకరాలు ఉంటాయని తెలిపారు. భూ సమీకరణకు అంగీకారం తెలుపుతూ ఈ గ్రామాల్లో గ్రామసభలు తీర్మానం చేశాయని చెప్పారు. రాజధాని అభివృద్ధి కోసం అవసరమైతే మూడో దశలో కూడా భూములను తీసుకుంటామని విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు.



## పాల్వంచ పట్టణం ఒడ్డుగూడెంలోని ముత్యాలమ్మ తల్లి దేవాలయం విమానం గోపురంపై నేడే అభిషేకం



నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ: శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయం 12వ వార్షికోత్సవం సందర్భంగా ఈ ఆదివారం అనగా నేడు ఉదయం 6 గంటలకు వేద పారాయణ, మండపారాధన, గంగానమ్మ, ముత్యాలమ్మ, పోలేరమ్మ మూర్తులకు, పోతురాజు స్వామికి బియ్యంతో అభిషేకం, హెూమం,పూర్ణాహుతి, అమ్మవారికి 108 కలశాలతో అభిషేకం, విమాన గోపురం పై అభిషేకం జరుగును. వివాహం ఆలస్యం అవుతున్న వారికి, సంతానం లేని వారికి పూర్ణాలు,పండ్లు వితరణ కార్యక్రమం, మహా నివేదన, మంగళహారతి, వేదాశీర్వచనం, భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ముత్యాలమ్మ తల్లి భక్త బృందం తెలియజేశారు.

## విద్యార్థుల మానసిక శారీరక దృఢత్వంలో వేమ ఉపాధ్యాయులదే కీలక పాత్ర: ఏ టి డి ఓ చంద్రమోహన్

### మానసిక ఒత్తిడిని తగ్గించి శారీరక శ్రమను పెంచుకోవాలి వ్యక్తిత్వ వికాసాన్నిపుణులు జె .వెంకటేశ్వర బాబు.




**నివాస్ న్యూస్ పాల్వంచ**

వ్యాయామ ఉపాధ్యాయులకు కెపాసిటీ బిల్డింగ్ 2వ రోజు శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా సహాయ గిరిజన సంక్షేమ అధికారి చంద్ర మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ తరగతులకు హాజరైన వ్యాయామ ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో విని సందేహాలను తీర్చుకోవాలని, ఆర్పీలు చెప్పే విషయాలను సద్వినియోగం చేసుకొని పాఠశాల స్థాయిలో విద్యార్థులకు వారి మానసిక శారీరక మరియు క్రీడల పట్ల ఆసక్తి కలిగించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఇదే కార్యక్రమంలో ప్రముఖ మోటివేటర్ జువ్వాది వెంకటేశ్వర బాబు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడు మానసిక ఒత్తిడిని ఎలా జయించాలి, విద్యార్థుల క్రీడా నైపుణ్యాలు, ఆరోగ్యం విద్యా పలు అంశాలపై శిక్షణా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల హెచ్ ఎం. చందు,గిరిజన సంక్షేమ శాఖ క్రీడల అధికారి గోపాల రావు, ఎఎస్ ఓ లు వెంకట నారాయణ, నాగేశ్వర రావు, రాంబాబు, బాలసుబ్రమణ్యం, బుగ్గ వెంకటేశ్వర్లు, నరసయ్య వెంకటేశ్వర్లు, సైదులు నగేష్ ప్రసాద్ వి వెంకన్న బి హరికృష్ణ వీరాంజి హర్జా, ఎం వెంకటేశ్వర్లు వసంతం మూతిలాల్ వివిధ పాఠశాలల పిడి,పిఈటి లు తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్, పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పోలీస్ అధికారులు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలో కృష్ణ: గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కృష్ణ ఎస్సై ఎస్.ఎమ్. నవీద్, ఎండీపీవో విజయ, ఎంఆర్వో శ్రీనివాసులు కలిసి శుక్రవారం చెకోపోస్టులు మరియు పోలింగ్ బూత్లను సందర్శించారు. ఈ సందర్శనలో వారు పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేయాల్సిన ప్రాథమిక సౌకర్యాలు, భద్రతా చర్యలు, తాగునీరు, విద్యుత్, టాయిలెట్ సదుపాయాలు, ప్రహరీ గోడలు, వికలాంగులకు అవసరమైన సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. ప్రతి కేంద్రం వద్ద ఏర్పాటు పూర్తిగా ఉందో లేదో అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. కృష్ణ బోర్డర్ చెక్పోస్ట్ వద్ద ఉన్న పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని, అక్రమంగా జిల్లాలోని డబ్బు మద్యం ఇతర విలువైన వస్తువులు రాకుండా తనిఖీలు నిర్వహించి పట్టుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ ఎస్ఐ నవీద్ మాట్లాడుతూ... ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు ఎలాంటి బెదిరింపు లేకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్నివిధాల భద్రతా చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు.

## కేరళలో సిపిఎం ఎమ్మెల్యే జమీలా కన్నుమూత

తిరువనంతపురం : కేరళలో కోయిలాండి నియోజకవర్గం సిపిఎం ఎమ్మెల్యే కనాతిల్ జమీలా శనివారం రాత్రి కన్నుమూశారు. ఆమె వయస్సు 59 సంవత్సరాలు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె కోజికోడ్ నగరంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. తలక్కులత్తూరుకు చెందిన జమీలాకు భర్త కనాతిల్ అబ్దుల్ రహ్మాన్, కుమారుడు ఐరీజ్, కుమార్తె అనూజ ఉన్నారు. జమీలా 1966న జిల్లాలోని కుట్టియాడిలో మే 5న జన్మించారు. కుట్టియాడిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థి సంఘ ఎన్నికల్లో కెఎస్యు అభ్యర్థిపై పోటీ చేయడం ద్వారా ఉద్యమాల్లోకి వచ్చారు. నాటి ఎన్నికల్లో ఆమె ఓడిపోయినప్పటికీ..ఆ తర్వాత 1995లో తలక్కులత్తూర్ గ్రామ పంచాయతీకి పోటీ చేసి విజయం సాధించి పంచాయతీ

## తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ నూతన జిల్లా కమిటీ ఎంపిక





**మహబూబాబాద్ జిల్లా నవంబర్ 29 న్యూస్**

తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి కౌన్సిల్ సమావేశము స్థానిక మహబూబాబాద్ పట్టణం లోని గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ నందు జరిగినది సమావేశములో జిల్లా నూతన కమిటీ అధ్యక్షులుగా సత్యనారాయణ వత్నాల, జిల్లా ప్రధాన కార్యదర్శిగా భూక్య కిరణ్ సింగ్ నాయక్ ని చీఫ్ పాటర్న్ లక్కిరెడ్డి సంజీవరెడ్డి నియమించడం. జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడితెలుగు రాష్ట్రాల కన్వీనర్ విష్ణుమూర్తి , అసోసియేట్ ప్రెసిడెంట్ రాములు నాయక్ , రాష్ట్ర నాయకులు ఎల్ నరేందర్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, నాయకులు భూక్య సక్రు నాయక్, జి రత్తు నాయక్, బోడ భాస్కర్ నాయక్, శ్రీ వాసం నాగేశ్వరరావు, డి ఎస్ కిషన్ నాయక్, బి. రామారావు , టీ. రంగారావు, మహిళా సీనియర్ ఉపాధ్యాయురాలు జీ వసంత, బి. జయ, జి.రవీందర్ నాయక్, ఏ. రవి, బి.రవీందర్ నాయక్, బి. మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు.


## రికార్డు ధర దిశగా కొనసాగుతున్న కోకాపేట భూముల వేలం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 29**

వేలంలో ఇప్పటికే ఎకరం రూ.140 కోట్లు దాటిన భూముల ధర. కోకాపేట, నియోపొలిస్ లేఅవుట్లో హెచ్ఎండిఏ ప్లాట్ల వేలం. వేలంలో 9.06 ఎకరాలను అమ్మకానికి పెట్టిన హెచ్ఎండిఏ ప్లాట్ నంబర్ 15, 16లో ఈ-వేలం ప్రక్రియ. గతవారం ఇదే లేఅవుట్లో ఎకరా రూ.137.25 కోట్లు పలికిన ధర.

## కర్నూలు జిల్లా రోడ్డు ప్రమాదంపై విచారం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 29**

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సీఎం ఆదేశం. మృతుల కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన సీఎం చంద్రబాబు. గాయపడిన వారికి అత్యవసర వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం చంద్రబాబు భరోసా.

## బెంగుళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా విదేశీ గంజాయి పట్టివేత.



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 29**

రూ.200 కోట్ల విలువ చేసే 273 కేజీల గంజాయి సీజ్ చేసిన కస్టమ్స్ అధికారులు. నలుగురు విదేశీయులతో పాటు 32 మంది స్మగ్లర్లను అరెస్ట్ చేసిన కస్టమ్స్ బృందం

## కొబ్బరి ధరల నేలచూపులు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

రాజమహేంద్రవరం ప్రతినిది : కొబ్బరి ధరలు నేలనంటాయి. ప్రాంతీయ మార్కెట్లో బాగా దిగజారాయి. గతంలో పోలిస్తే వెయ్యి కాయలకు రూ.5 వేల నుంచి రూ.7 వేల మేర ధర పతనమైంది. కార్తీక మాసం ప్రారంభానికి ముందు వెయ్యి కొబ్బరి నీటి కాయల ధర రూ.23 వేలు ఉండేది. ప్రస్తుతం రూ.15 వేల నుంచి రూ.16 వేలకు మించడం లేదు. కొబ్బరిలో చిన్నకాయ (బోరాలు) గతంలో రూ.23 వేలు ఉండేది. ప్రస్తుతం రూ.17 వేలకు పడిపోయింది. పాత ముక్కుడు కాయలకు రూ.20 వేలు ధర లభించేది. ప్రస్తుతం రూ.15 వేలకు పడిపోయింది. కురిడీ కాయల ధరలూ తగ్గుముఖం పట్టాయి. పాత కాయల్లో గండేరా రకం వెయ్యి పెద్ద కాయలకు గతంలో రూ.30 వేల లభించేది. ప్రస్తుతం రూ.26 వేలకు పడిపోయింది. గటగట చిన్నకాయల ధర రూ.28 వేలు ఉండేది. ప్రస్తుతం రూ.24 వేలకు పడిపోయింది. కొత్త కాయల్లో గండేరా రూ.29 వేలు ఉండేది. ప్రస్తుతం రూ.25 వేలకు పడిపోయింది. శీతాకాలం ప్రారంభమైన తరుణంలో ఉత్తరాది రాష్ట్రాల్లో పండగల సమయం ముగియడంతో కాయల వినియోగం తగ్గిందని, ఆయా రాష్ట్రాలకు ఎగుమతులు పెద్దగా లేకపోవడంతో ధరలు క్షీణించాయని వ్యాపారులు అంటున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్ష దివాస్ కార్యక్రమం



నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నేడు దీక్షా దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ఎస్ రాజేందర్ రెడ్డి మరియు మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ,కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లి దశ తెలంగాణ ఉద్యమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేసిన నిరవధిక నిరాహార దీక్ష చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. 2009 నవంబర్ 29న నిరాహార దీక్ష చేపట్టిన కేసీఆర్ డిసెంబర్ 9న ప్రకటించిన తర్వాతనే విరమించాడని కొనియాడారు. అనంతరం తెలంగాణ ఉద్యమం లో పాల్గొన్న ఉద్యమ కారులను గుర్తు చేసుకుంటు వారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు సింగిల్ విండో చైర్మన్లు,డైరెక్టర్లు, మాజీ జడ్పిటిసిలు,మాజీ ఎంపీటీసీలు, అన్ని గ్రామాల మాజీ సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వేస్ట్ పికర్స్‌కు వృత్తి భద్రత ఆరోగ్య బీమా కల్పించేందుకు నమస్తే సర్వేకు మెడ్వాన్ శ్రీకారం.





సంగారెడ్డి,నవంబర్ 29, నివాస్ న్యూస్...సంగారెడ్డి జిల్లాలో వ్యర్థాలను సేకరించే కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా, భారత ప్రభుత్వ సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ (ఎం ఓ ఎస్ జె ఇ) ఆధ్వర్యంలో అమలవుతున్న నమస్తే (వేస్ట్ పికర్స్) పథకం కోసం సర్వే నిర్వహణకు మెడ్వాన్ సంస్థ ముందుకొచ్చింది. ఈ సర్వే కోసం వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం శనివారం మెడ్వాన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మెడ్వాన్ డైరెక్టర్ హెచ్. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వేస్ట్ పికర్స్‌కు వృత్తిపరమైన భద్రత, ఆరోగ్య బీమా, సామాజిక రక్షణ కల్పించడమే పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. నమస్తే పథకం ద్వారా వ్యర్థాల సేకరణ, విభజన, రవాణా, ప్రాసెసింగ్, పారవేయడం వంటి పనుల్లో ఉన్న వారికి శ్రేయస్సు చర్యలు చేరేలా సర్వే కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. అర్హతల విషయంగా ఆయన వెల్లడిస్తూ 18 ఏళ్ల పైబడిన, పి ఎఫ్/ఇ ఎస్ ఐ లేని, కనీసం 6 నెలలుగా వ్యర్థాల సంబంధిత పనుల్లో ఉన్నవారు సర్వేకు అర్హులని తెలిపారు. పథకం మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ఆధారపడినవారూ ప్రయోజనాలకు అర్హులు అవుతారని పేర్కొన్నారు. ఈ సర్వే పూర్తిగా స్వచ్ఛందంగా జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లాలోని 8 మున్సిపాలిటీలలో నమస్తే సర్వే చేపట్టనున్నట్లు మెడ్వాన్ అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ రాజు హైమ, మెడ్వాన్ కోఆర్డినేటర్లు హాఫీజ్, స్వప్న, వాలంటీర్లు పాల్గొన్నారు.

## వేస్ట్ పికర్స్‌కు వృత్తి భద్రత ఆరోగ్య బీమా కల్పించేందుకు నమస్తే సర్వేకు మెడ్వాన్ శ్రీకారం.





సంగారెడ్డి,నవంబర్ 29, నివాస్ న్యూస్...సంగారెడ్డి జిల్లాలో వ్యర్థాలను సేకరించే కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా, భారత ప్రభుత్వ సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ (ఎం ఓ ఎస్ జె ఇ) ఆధ్వర్యంలో అమలవుతున్న నమస్తే (వేస్ట్ పికర్స్) పథకం కోసం సర్వే నిర్వహణకు మెడ్వాన్ సంస్థ ముందుకొచ్చింది. ఈ సర్వే కోసం వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం శనివారం మెడ్వాన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మెడ్వాన్ డైరెక్టర్ హెచ్. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వేస్ట్ పికర్స్‌కు వృత్తిపరమైన భద్రత, ఆరోగ్య బీమా, సామాజిక రక్షణ కల్పించడమే పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. నమస్తే పథకం ద్వారా వ్యర్థాల సేకరణ, విభజన, రవాణా, ప్రాసెసింగ్, పారవేయడం వంటి పనుల్లో ఉన్న వారికి శ్రేయస్సు చర్యలు చేరేలా సర్వే కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. అర్హతల విషయంగా ఆయన వెల్లడిస్తూ 18 ఏళ్ల పైబడిన, పి ఎఫ్/ఇ ఎస్ ఐ లేని, కనీసం 6 నెలలుగా వ్యర్థాల సంబంధిత పనుల్లో ఉన్నవారు సర్వేకు అర్హులని తెలిపారు. పథకం మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ఆధారపడినవారూ ప్రయోజనాలకు అర్హులు అవుతారని పేర్కొన్నారు. ఈ సర్వే పూర్తిగా స్వచ్ఛందంగా జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లాలోని 8 మున్సిపాలిటీలలో నమస్తే సర్వే చేపట్టనున్నట్లు మెడ్వాన్ అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ రాజు హైమ, మెడ్వాన్ కోఆర్డినేటర్లు హాఫీజ్, స్వప్న, వాలంటీర్లు పాల్గొన్నారు.



# మంత్రి సీతక్క 'కోటీశ్వరి' హామీ..!



**మహిళల జీవితాలను మార్చే చరిత్రనా...?**
**లేక ఎన్నికల మాయ ధూపమా...?**
**శ్రీశ్రీ వేమన స్వరాల్లో ప్రజా తీర్పు..?**
**చుంచు కుమార్ ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,**

నివాస్ న్యూస్ . హైదరాబాద్ ప్రతినిధి నవంబర్ 29

మంత్రి సీతక్క ప్రజల్లో విరబూసిన మాట..!
"కోటీ మహిళలను కోటీశ్వరులుగా చేస్తాం."
వాక్యం వజ్రం లాగా మెరిసింది.
కానీ ఆ వజ్రం నిజమేనా? లేక నకిలీ మెరుపా?
అదే ఇప్పుడు తెలంగాణ ప్రజల మదిలో మందుతున్న ప్రశ్న.
వేమన శబ్దం చెవుల్లో మోగుతోంది
"పలికిన మాట నెరవేరితేనే
పరుల హృదయంలో గౌరవం పుడతాయ్."
అయితే
ఈ 'కోటీశ్వరి' మాట
పూల పరిమళమా?
లేక కాగితపు పూల మాయవాసనమా?
1) కోటీశ్వరి మాటుఅభివృద్ధి స్వప్నమా? లేక ఎన్నికల పీఠికా?
ప్రభుత్వం చెప్పేది
మహిళా సంఘాలకు రుణాలు
ఉపాధి పథకాలు
బ్యాంక్ లింక్డ్ స్కీమ్స్
సబ్సిడీలు
కాగితం మీద ఇవన్నీ రంగుల పూలు.
కానీ కోటీశ్వరి చేయాలంటే కావాల్సిన అసలు 'విత్తనం' ఎక్కడ?
ఒక్క మహిళ కోటీశ్వరిని కావడానికి ప్లాన్?
పెట్టుబడి?
వ్యవధి?
శిక్షణ?
పరిశ్రమలు?
బడ్జెట్?
జవాబులుశూన్యం.
శ్రీశ్రీ మాట అద్దంలా నిలుస్తుంది
"వాగుడు వేల పని వెలుగు లేను."
2) ములుగులో మహిళలకు ఒక్క పరిశ్రమ ఉన్నదా?
సీతక్క పదేళ్లకు పైగా ప్రజల్లో ఉన్న నాయకురాలు.
కానీ ములుగు జిల్లాలో మహిళల కోసం
జ్యూట్ బ్యాగ్ పరిశ్రమ
నేయ్యి కేంద్రం
చిన్న ఆహార ప్రాసెసింగ్ యూనిట్
శిక్షణ నైపుణ్య కేంద్రం
పాలు/అగరు/ఔషధ ప్రాసెసింగ్
ఒక్కటీ ఏర్పడిందా?
ప్రజల ప్రశ్న కఠినం
"ఒక్క పరిశ్రమా? లేక ఒక్క కాగితం ప్రాజెక్టు కూడా లేదా?"
చుంచు కుమార్ ధాటిగా ప్రశ్నిస్తారు
"విత్తనమే లేని నేలలో
పంట పుడుతుందా సీతక్క గారూ?"
3) మహిళా బడ్జెట్ ‌ ‌ పుస్తకంలో పువ్వు, నేలమీద ఎండ
ప్రతి ఏటా బడ్జెట్‌లో
"మహిళా అభివృద్ధి" అనే అక్షరం పూలమాలలా మెరుస్తుంది.
కానీ వాస్తవం?
కేటాయింపు?
ఖర్చు?
లబ్ధి పొందిన మహిళలు?
పరిశ్రమలు?
ఏ నివేదికా లేదు.
వేమన నిజం చెప్తాడు
"పుస్తకంలో పువ్వుంటే
బాగులో సువాసన రావాలి."
పుస్తకాల్లో అభివృద్ధి పూస్తోంది
గ్రామాల్లో మాత్రం ఎండ గాలి మాత్రమే.
4) గ్రామీణ మహిళల అమాయకత్వంపై రాజకీయాలు?
గ్రామాల్లో ఉన్న మహిళలు
పథకాలపై అవగాహన తక్కువ
అవకాశాలొచ్చినా చేరుకోలేరు
ఆశ ఎక్కువ
భవిష్యత్తు గురించి ఆతృత ఎక్కువ
ఈ బలహీనతతోనే
"కోటీశ్వరి" అనే పెద్ద మాయ బిలం వేసారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
శ్రీశ్రీ హెచ్చరిక పలుకుతుందిః
"అంధకారంలో వెలుగుల మాట
వేదనను కాదు మోసాన్ని పెంచుతుంది."
5) కాలపట్టిక లేకుండా కోటీశ్వరులు ఎలా పుడతారు?
సీతక్క హామీ ఇచ్చారు
"కోటీ మహిళలను కోటీశ్వరులుగా చేస్తాం."
కానీ
ఎప్పటికి?
ఎంతకాలంలో?
ఏ కార్యక్రమంతో?
ఏ నిధులతో?
ఏ పరిశ్రమల ఆధారంగా?
ఏ వివరమూ లేనప్పుడు
ఈ మాట ప్రజల మనసులో ఎలా నమ్మకం పుడుతుంది?
ప్రజల ఘాటు ప్రశ్న
"ఇది చరిత్రలో నిలిచే మాటా?
లేక ఓట్ల కోసం వేసిన మాయ సూత్రమా?"
6) చుంచు కుమార్ బహిరంగ సవాలు
"ములుగులో మహిళల కోసం
ఒక్క పరిశ్రమ అయినా నిర్మించండి.
మహిళల చేతుల్లో నెల ఆదాయం పెడితే
'కోటీశ్వరి' మాటను మేము గౌరవిస్తాం."
"మాటలు కాదు పని చూపండి."
ఇది రాజకీయ దాడి కాదు
ప్రజల హక్కుల కోసమైన ధర్మ యుద్ధం.
7) ప్రజల అసలు ప్రశ్న
ఇది నిజమైన సాధికారతా?
లేక రాజకీయ మాయమాటలా?
ఇది అభివృద్ధి పథకమా?
లేక ఓట్ల కోసం వేసిన కలల పాన్పు?
ఇది కోటీశ్వరి లక్ష్యమా?
లేక కోటీ సందేహాల గుంటా?
8) సమాజం ఎదురు చూస్తోంది
మాటల మబ్బులు తొలగి
పనుల వడగళ్ల వాన పడుతుందా?
లేక
వాగ్దానాల పొగమంచులోనే
మహిళల భవిష్యత్తు మళ్లీ కనుమరుగవుతుందా?
శ్రీశ్రీ తుది వాక్యం
"మాటలతో కాదు
పనులే ప్రజల శ్వాస."
తీర్పుప్రజల చేతుల్లోనే
సీతక్క మాటలు నిజంగా చరిత్ర అవుతాయా?
లేక ఎన్నికల మాయమాటల పేజీలో ఇంకో పంక్తిగా మిగులుతాయా?
తెలంగాణ మహిళల ప్రశ్న ఇదొక్కటే
"మాటలు మాయమవుతాయా...?
లేక మనుగడ మారుతుందా?"

## మా మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు: సిద్ధరామయ్య



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 29

బెంగళూరు కర్ణాటకలో గత కొన్ని రోజులుగా వేడెక్కిన రాజకీయాలు చల్లబడ్డాయి. సీఎం మార్పుపై ఊహాగానాలకు ఎట్టకేలకు తెరపడింది. వీటికి ఈ ఉదయం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య జరిగిన 'బ్రేక్‌ఫాస్ట్' భేటీ వేదికగా మారింది. ఉప ముఖ్యమంత్రి డీకేతో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. భవిష్యత్‌లోనూ ఉండబోవని సిద్ధరామయ్య ప్రకటించారు. అనంతరం మీడియాతో ఇద్దరు నేతలు మాట్లాడారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని సిద్ధరామయ్య ప్రకటించారు.

## సిరిసిల్ల జిల్లాలో తల్లి కొడుకుల ఆత్మహత్య



సిరిసిల్ల జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 29

మానసిక స్థితి బాగాలేక నదిలో దూకిన తల్లి..ఆవేదనతో అదే నదిలో దూకి కొడుకు(పోలీస్ కానిస్టేబుల్) ఆత్మహత్య సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ, తన తల్లి మంచికట్ల లలిత(56)తో నివాసం ఉంటున్న అభిలాష్(34) అనే వ్యక్తి గురువారం విధులు ముగించుకుని ఇంటికి వచ్చేసరికి తల్లి కనిపించకపోవడంతో తీవ్ర ఆవేదనకు గురైన అభిలాష్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, గాలింపు చర్యలు మొదలుపెట్టిన పోలీసులు శుక్రవారం ఎల్లమ్మ దేవాలయం సమీపంలోని మానేరు నదిలో లభించిన మహిళ మృతదేహం తన తల్లిదేనని గుర్తించి, తీవ్ర మనస్తాపానికి గురయ్యి బంధువుల ముందు అదే నదిలో దూకేసిన అభిలాష్ దాదాపు రెండు గంటల పాటు గాలింపు చర్యలు చేసిన అనంతరం, అభిలాష్ మృతదేహాన్ని వెలికి తీసిన ఎస్డీఆర్ఎఫ్ బృందాలు.

## హైదరాబాద్ హబ్సిగూడలో డెంటల్ డాక్టర్ దగ్గర రూ.14 కోట్లు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 29

ఫేస్‌బుక్‌లో మౌనిక పేరుతో మెసేంజర్‌కి రియాక్ట్ అయిన డాక్టర్.. తాను కష్టాల్లో ఉన్నానని ఆదుకోవాలని రిక్వెస్ట్ పెట్టిన మౌనిక.. మాయమాటలతో డాక్టర్ నుంచి రూ.14 కోట్లు కొట్టేసిన మౌనిక.. క్రిప్టో కరెన్సీ పేరుతో ట్రేడింగ్ అకౌంట్ ఓపన్ చేయించి.. లావాదేవీలు నిర్వహించి లాభాలు చూపెట్టిన మౌనిక.. డబ్బులు విత్‌డ్రా చేసుకోవాలంటే ట్యాక్స్ చెల్లించాలని మోసం.

## డిసెంబర్ 1 నుంచి సీఎం జిల్లాల పర్యటన



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 29

సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 1 నుంచి 9 వరకు జిల్లాల్లో పర్యటించనున్నారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సీఎం ఈ పర్యటనలు చేయనున్నారు. పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలవడంతో సీఎం పర్యటన పట్టణ ప్రాంతాలకే పరిమితం అవుతుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. డిసెంబర్ 1 నుంచి మహబూబ్ నగర్ జిల్లా మక్తల్, 2న ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో సీఎం పర్య టించనున్నారు.

## తుపాను ప్రభావంపై కలెక్టర్లు, ఎస్పీలు, విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడిన మంత్రి గొట్టిపాటి.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 29

'దిత్వా' తుపాను ప్రభావం ఉండే ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి ఆదేశం. అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి గొట్టిపాటి ఆదేశం. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులకు మంత్రి గొట్టిపాటి దిశానిర్దేశం. ముందు జాగ్రత్త చర్యలతో ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని మంత్రి సూచన. పరిస్థితిని ఎప్పటికప్పుడు నివేదించాలని అధికారులకు మంత్రి గొట్టిపాటి ఆదేశం.




## హైదరాబాద్ పైరసీ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ గురించి పోలీసులకు వివరించిన ఐబొమ్మ రవి.




హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 29

తాను నిర్వహించిన వెబ్‌సైట్లపై క్లారిటీ ఇచ్చిన రవి.. 'ఐబొమ్మ' పూర్తిపేరు 'ఇంటర్నెట్ బొమ్మ'గా వెల్లడి0చిన రవి. విశాఖలో సినిమాను బొమ్మగా పిలిచేవాళ్లం.. బొమ్మను ఇంటర్నెట్‌లో చూపిస్తున్నందుకే ఐబొమ్మ అని పేరు పెట్టా. మరో వెబ్‌సైట్‌కు 'బలపం' పేరు పెట్టాలని భావించా.. డొమైన్‌లో సాంకేతిక సమస్యతో 'L అక్షరం తీసి 'బప్పం'గా మార్చాం. నేను అప్‌లోడ్ చేసిన సినిమాలన్నీ టెలిగ్రామ్ నుంచి తీసుకున్నవే : ఐబొమ్మ రవి

## సొంతిల్లు, ఇంటి స్థలం కోసం దరఖాస్తులు రేపటి వరకే ఛాన్స్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 29

ఏపీ పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు PM ఆవాస్ యోజన (గ్రామీణ్)–NTR పథకాన్ని అమలు చేస్తున్నాయి. సొంత స్థలం ఉన్న వారికి ఆర్థికసాయం, లేని వారికి 3 సెంట్ల స్థలం0ఆర్థికసాయం అందిస్తున్నాయి. ఇందుకు సంబంధించి దరఖాస్తు గడువు రేపటితో (Nov 30) ముగియనుంది. అర్హులైన వారు గ్రామ/మున్సిపల్ వార్డు సచివాలయాల్లో వివరాలు నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.

## నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్లీపర్ బస్సులను పక్కన పెట్టండి




హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 29

అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశాలు జారీ ఇష్టానుసారంగా బస్సులకు మార్పులు, చేర్పులు చేసి నడపడం, భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం, అత్యవసర ద్వారాలు మూసివేయడం, తనిఖీలు చేయకపోవడం, అగ్నిప్రమాదం నియంత్రించే పరికరాలు లేకుండా నడవడం వల్లే బస్సు ప్రమాదాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు దీంతో ఇటువంటి బస్సులను వెంటనే పక్కన పెట్టాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసిన మానవ హక్కుల కమిషన్.

## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త.


### పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల బిల్లులకు 707.30 కోట్లు విడుదల




హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 29

ఉద్యోగుల సంఘాలకు హామీ ఇచ్చినట్లుగా, పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల బిల్లులకు 707.30 కోట్లు విడుదల చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి మల్లు విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. ఉప ముఖ్యమంత్రి సూచనలను అనుసరించి, ఆర్థిక శాఖ అధికారులు నవంబర్ నెలకు సంబంధించిన పెండింగ్ బిల్లులకు సంబంధించి ?707.30 కోట్లు విడుదల చేశారు. ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీలో భాగంగా, ప్రతి నెలా ?700 కోట్లకు పైగా విడుదల చేస్తున్నారు. దీని కొనసాగింపుగా, పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల బిల్లులను క్లియర్ చేయడానికి ఆర్థిక శాఖ ఈ నెలలో ?707.30 కోట్లు విడుదల చేసింది. నవంబర్ విడుదలతో, ప్రజా ప్రభుత్వం వాగ్దానం చేసినట్లుగా వరుసగా నాలుగు నెలల ఉద్యోగుల బకాయిలను క్లియర్ చేసింది. ఈ బిల్లులలో గ్రాట్యుటీ, GPF, సరెండర్ లీవ్ మరియు వివిధ అడ్వాన్స్‌లు ఉన్నాయి.

## కల్తీ నెయ్యి కేసులో నెల్లూరు ఏసిబి కోర్ట్ 12 మంది నిందితులను చేర్చాలంటూ పోలీసులకు మెమో జారీ.



తిరుపతి నివాస్ న్యూస్ నవంబర్ 29

తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 470/2024.కేసులో A25 నుండి A36.వరకూ 12 మంది నిందితుల వివరాలు.

పల్లె ఈశ్వర్ రెడ్డి
జూనియర్ అసిస్టెంట్ టిటిడి.
ముద్దు వెంకట అనిల్ కుమార్
సీనియర్ అసిస్టెంట్ టిటిడి.
పోలేపల్లి వెంకట నటేష్ బాబు
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ అధికారి టిటిడి.
పేరూరు జగదీశ్వర్ రెడ్డి
సూపరిండెంట్ ఇంజనీర్ టిటిడి.
రాళ్లపల్లి శ్రీనివాస్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టిటిడి.
ప్రణయ్ కావేరి మురళీకృష్ణ
రిటైర్డ్ జనరల్ మేనేజర్ టిటిడి.
డాక్టర్ కె హరినాథ్ రెడ్డి
గోశాల డైరెక్టర్ టీటీడీ.
మల్ల మహేందర్
టెక్నికల్ ప్లాంట్ ఇన్స్పెక్షన్ టీటీడీ.
డాక్టర్ వెంకట సుబ్రహ్మణ్యం
టెక్నికల్ ప్లాంట్ ఇన్స్పెక్షన్ టిటిడి.
విజయ భాస్కర్ రెడ్డి
టెక్నికల్ ప్లాంట్ ఇన్స్పెక్షన్ టిటిడి.
డాక్టర్ బత్తుల సురేంద్రనాథ్
టెక్నికల్ ప్లాంట్ ఇన్స్పెక్షన్ టిటిడి.
డాక్టర్ జయరాజ్ రావు
టెక్నికల్ ప్లాంట్ ఇన్స్పెక్షన్ టిటిడి.
274,275,316(5) 318(4)61(2)299 r/w3(5)BNS 51&59 సెక్షన్ల.

## కర్నూలు జిల్లాలో రోడ్డు ప్రమాదం, ఐదుగురు మృతి.




కర్నూలు జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 29

రెండు కార్లు ఢీకొని ఐదుగురు మృతి.. ఎమ్మిగనూరు మండలం కోటేకల్ వద్ద ఘటన. ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు, ఆస్పత్రికి తరలింపు.

## అయ్యప్పల పేరుతో పోలీసు వ్యవస్థపై దాడి - ఇదేం రాజకీయం?



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 29

హైదరాబాద్‌లో ఓ ఎస్ఐ అయ్యప్ప దీక్ష తీసుకున్నారు. యూనిఫాంలో ఉద్యోగానికి రావడం లేదు. అందుకే పై అధికారి సెలవు తీసుకోవాలని సలహా ఇచ్చారు. అది అంతర్గత సమాచారం. అయినా ఆ లేఖ బయటకు వచ్చింది. అంతే ఇక రాజకీయం ప్రారంభమయింది. అయ్యప్ప భక్తుల్ని అవమానించారని .. హిందూత్వాన్ని కించ పరుస్తున్నారని పోలీసు వ్యవస్థపైనే దండెత్తారు. ఏకంగా డీజీపీ ఆఫీసును ముట్టడించడం ఈ రాజకీయానికి పరాకాష్ట.

పోలీసుల రూల్స్ పోలీసులవి !


వ్యవస్తలు బలంగా ఉండాలంటే.. వారు పాటించే రూల్స్ ను పక్కాగా పాటించడం వల్లనే సాధ్యం. ముఖ్యంగా లా అండ్ ఆర్డర్ చూడాల్సిన పోలీసు వ్యవస్థకు పక్కా రూల్స్ ఉంటాయి. వాటిని పాటించాల్సిందే. పోలీసులు అంటేనే ఖాకీ యూనిఫాం. అది యూనిఫాం సర్వీస్. అలాంటి చోట్ల యూనిఫాం లేకుండా.. డ్యూటీ చేయడం నిబంధనలకు విరుద్ధమే అవుతుంది. అయ్యప్ప మాల వేసుకోవడం వ్యక్తిగత అంశం. పోలీసు వ్యవస్థ దీక్ష తీసుకోవద్దని చెప్పలేదు. కానీ సెలవు పెట్టుకోవాలని సలహా ఇచ్చారు. ఇందులో తప్పు లేదు. కానీ పోలీసు వ్యవస్థపై దాడి ప్రారంభించారు.

పోలీసులు అధికార పార్టీకి చెందరు.. ప్రభుత్వంలో భాగం

ప్రభుత్వంపై హిందూ వ్యతిరేక ముద్ర వేయడానికి కొంత మంది ఈ ఉదంతాన్ని వాడుకున్నారు. ఎప్పుడు అయ్యప్పల సీజన్ వచ్చినా ఇలాంటివి జరుగుతూనే ఉంటాయి. స్కూల్ నుంచి పోలీసు వ్యవస్థ వరకూ ఇలాంటివి ఉంటాయి. వివాదం రేపుతూనే ఉంటారు. నిజానికి దేవుడంటే భక్తి ఉన్నవారు.. నిష్టతో స్వామివారి దీక్ష చేస్తున్నప్పుడు ఇలాంటి రాజకీయాలు, ధర్నాలు, ముట్టడులు చేయకూడదు. నిష్కల్మషమైన మనసుతో దేవుడినే ధ్యానం చేయాలి. కానీ ఇలా లేనిపోని రాజకీయాలు చేయకూడదు. దురదృష్టవశాత్తూ అదే జరుగుతోంది.

అయ్యప్పలూ.. ఆలోచించాలి.. రాజకీయాల్లో భాగం కాకూడదు !

అయ్యప్ప స్వామి దీక్షాధారణ చేయడం తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతోంది. నవంబర్ , డిసెంబర్ సీజన్ లో ఎక్కడ చూసినా పడిపూజలు చేస్తూ భక్తులు కనిపిస్తారు. అయితే ఎక్కువగారాజకీయ జోక్యం ఉండటమే సమస్యలకు కారణం అవుతోంది. మత పరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టాడనికి స్వాముల్ని రాజకీయ నేతలు ప్రయత్నిస్తూంటారు. వారి ట్రాప్‌లో పడితే.. అయ్యప్పను సేవించడం కన్నా.. వారి కుట్రల్లో భాగమవడం ఎక్కువ అవుతుంది.




## ట్రాఫిక్ చలానాలపై హైకోర్టు సీరియస్ ఆ హక్కు మీకు లేదంటూ

హైదరాబాద్ నివాస్ న్యూస్

నవంబర్ 29 తెలంగాణలో ట్రాఫిక్ ఉల్లంఘనలపై ఈ–చలాన్లు విధించే విధానంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. చలాన్ల అమలులో పారదర్శకత లేదంటూ వి.రాఘవేంద్ర చారి దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం.. ఈ అంశంపై పూర్తి వివరణ ఇవ్వాలని రాష్ట్ర హోంశాఖకు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది.

పిటిషనర్ రాఘవేంద్ర చారి, ట్రాఫిక్ పోలీసుల అమలు పద్ధతుల చట్టబద్ధతను ప్రశ్నించారు. ఈ పిటిషన్‌లో ఆయన ప్రధానంగా లేవనెత్తిన అంశాలు ఇలా ఉన్నాయి. ట్రాఫిక్ పోలీసులు తమకు కేటాయించిన అధికారిక పరికరాలకు బదులుగా.. సొంత మొబైల్ ఫోన్లతో వాహనాల ఫోటోలు తీసి చలాన్లు జారీ చేస్తున్నారు. తనపై కూడా ఇలాగే మూడు చలాన్లు విధించారని పిటిషనర్ కోర్టుకు తెలియజేశారు. వ్యక్తిగత మొబైల్ ఫోన్లు లేదా ధృవీకరించబడని పరికరాల ద్వారా తీసిన ఫోటోలు చట్టపరమైన సాక్ష్యంగా చెల్లవని, ప్రభుత్వం ఆమోదించిన నిఘా కెమెరాల ద్వారా మాత్రమే ట్రాఫిక్ ఉల్లంఘనలను రికార్డు చేయాలని పిటిషనర్ వాదించారు.

చట్టబద్ధత లేని పద్ధతిలో చలాన్లు వేయడం వల్ల వాహనదారుల హక్కులు దెబ్బతింటాయని న్యాయస్థానం




వ్యాఖ్యానించింది. ట్రాఫిక్ పోలీసు సిబ్బంది చట్టవిరుద్ధంగా జరిమానా మొత్తాలను నిర్ణయించడం.. న్యాయ పర్యవేక్షణ లేకుండా డబ్బు వసూలు చేయడంపై కూడా పిటిషనర్ అభ్యంతరం తెలిపారు. శిక్షను నిర్ణయించే అధికారం కేవలం జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌కు మాత్రమే ఉంటుందని.. క్షేత్రస్థాయిలోని కానిస్టేబుళ్లు లేదా ఇన్‌స్పెక్టర్లకు ఆ హక్కు ఉండదని పిటిషనర్ స్పష్టం చేశారు. ఈ రిట్ పిటిషన్ 2011 నాటి ప్రభుత్వ ఉత్తర్వు (జీవో) నెం. 108ని కూడా సవాలు చేసింది. ఈ జీవో పోలీసులకు వాహనాలను ఆపి, కాంపౌండ్ జరిమానాలు అక్కడికక్కడే వసూలు చేయడానికి అధికారం ఇస్తుంది.

అయితే ఈ జీవో 108 చట్టవిరుద్ధం, రాజ్యాంగ విరుద్ధం , ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేది అని పిటిషనర్ ఆరోపించారు. ఇది న్యాయవ్యవస్థకు ఉన్న అధికారాలను పోలీసులు వినియోగించుకోవడానికి అవకాశం ఇస్తుందని ఆయన ఆరోపించారు. పిటిషనర్ తరపు న్యాయవాది విజయ్ గోపాల్, పోలీసులు దశాబ్దాలుగా చట్టాలను ఉల్లంఘిస్తూ డబ్బు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. హోం శాఖ తరపున ఏజీపీ లక్ష్మీకాంత్ హాజరుకాగా.. జస్టిస్ మాధవి దేవి ప్రాథమిక వాదనలు విన్న తర్వాత.. చలాన్ల ఎన్‌ఫోర్స్‌మెంట్ విధానంపై పూర్తి నివేదిక దాఖలు చేయడానికి రాష్ట్ర హోం శాఖకు నాలుగు వారాల సమయం ఇచ్చారు.

ఇదిలా ఉండగా.. రెండు రోజుల క్రితం జరిగిన విచారణలోనూ హైకోర్టు ట్రాఫిక్ అమలు తీరుపై కీలక వ్యాఖ్యలు చేసింది. ట్రాఫిక్ ఉల్లంఘనలకు చలాన్లు విధించిన తర్వాత.. వాటిపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు రాయితీలు ప్రకటించడంపై న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రాయితీలు ఇవ్వడం వలన చట్టపరమైన పరిణామాలపై ప్రజల్లోని భయం బలహీనపడి, మరింత ట్రాఫిక్ క్రమశిక్షణ రాహిత్యాన్ని పెంచుతుందని హైకోర్టు పేర్కొంది.

